డైరెక్ట్‌గా చెప్పక తప్పలేదు. (మూడోరోజు వుదయానికి హైద్రాబాద్‌లో వున్నాడతను). తండ్రి మరణవార్త కొడుక్కి చెప్పటం చేదైంది.

అప్పుడనిపించింది నాకు ఆన్సరింగ్ మెషీన్స్ తమలో తాము మాట్లాడుకునే ఏర్పాటుగల అభివృద్ధి జరిగితే, మనుషులు ఆ యంత్రాలకి తాను మాట్లాడదలుచుకున్నది ఫీడ్ చేస్తే సరిపోతుంది కదా అని. ఆ రోజు తప్పకుండా వస్తుంది.

# ఇటాలియన్స్ గొప్పతనం

మనిషికి మనిషికి పడని దేశం ఏదంటే భారతదేశం అని తక్కున సమాధానం చెప్పగలడు రోజూ దినపత్రిక చదివే కుర్రాడు కూడా. ఇలా పడకపోవడానికి అనేక కారణాలు. మతం ఓ అడ్డుతెర అయితే ఒకే మతంలోని వారికి కులం శత్రువవుతోంది. ప్రభుత్వం సమాజంలోని ఓ వర్గానికి వుద్యోగాల్లో రిజర్వేషన్స్ లేదా మరేదో రాయితీనో ఇస్తే ఇంకో వర్గం వారు విరుచుకుపడతారు. ఇలా చిన్న కారణం దొరికితేచాలు. ప్రజలు తమలోతాము విభేదాలు సృష్టించుకుని ఒకరిమీద మరొకరు దాడులు చేసుకుంటూంటారు.

ఒకప్పుడు మా ప్రాంతానికి ప్రత్యేక రాష్ట్రం కావాలని పోరాడారు కొందరు. ఇప్పుడు ఏకంగా 'మా రాష్ట్రం సెపరేట్ దేశం అవాలి' అని పోరాడుతున్నారు. ఐకమత్యాన్ని బలవంతంగా రుద్దుతోందా మన ప్రభుత్వం అనిపిస్తూంటుంది దినపత్రిక చదువుతూంటే.

ఇలా పరాయిమనిషి పొడగిట్టని విధానవలం ఇండియన్స్‌కేనా లేక ప్రపంచం అంతటా ఇలానే వుందా అని ప్రశ్నిస్తే సమాధానం 'కాదు' అనే వస్తుంది. విడిపోయిన రెండు జర్మనీలు కలిసి ఏక జర్మని అయింది. సోవియట్ రష్యాలోంచి కొన్ని విడిపోయి స్వతంత్ర దేశాలయాయి.

ఇలాంటి బేక్‌గ్రౌండ్‌లో ఇండియాలో ఒకడిమీద ఇంకోడు జోక్ వేస్తే కాల్చిపారేస్తారు. లేదా కోర్టుకెళతారు. సెన్సాఫ్‌హ్యూమర్ మహా, బోలెడు, అతితక్కువగల దేశం మనది. మనవాళ్ళంత సెన్సిటివ్ పీపుల్ మరొకరు ఈ ప్రపంచంలో లేరనే చెప్పాలి. (నాకు పేరు చెప్పధం ఇష్టంలేని ఓ మతం వారి తర్వాతే అనుకోండి) ఇదే అమెరికాలో అయితే దళితులమీద, వివిధ కులాలమీద, ఆచారాలమీద బోలెడు జోకులు పుట్టేవి.

ఆ మాటకొస్తే భావస్వాతంత్ర్యం, ఆలోచనా స్వాతంత్ర్యం, పత్రికా స్వాతంత్ర్యం అమెరికాలో ఐశ్వర్యంలా బోలెడంత వుంది. వేలెడంత లేనివాడు అమెరికన్ ప్రెసిడెంట్ భార్య సెక్స్ జీవితంమీద జోకేసినా పోలీసులొచ్చి పట్టుకెళ్ళరు. గూండాలొచ్చి కొట్టరు. ఇంట్లో బాంబులెయ్యరు. కోర్టునించి సమన్స్‌రావు. కాని ఇక్కడో? వాడి బొప్పారం లేచిపోతుంది.

అమెరికన్స్‌లానే యూరోపియన్స్ కూడా తమమీద ఎవరెన్ని జోకులేసినా పట్టించుకోకుండానే వుంటున్నారు. ఇది వాళ్ళ సెన్సాఫ్ హ్యూమర్‌కి నిదర్శనం. పోలండ్ వాళ్ళమీద పోలిష్ జోకులు, ఐర్లెండ్ వారిమీద ఐరిష్ జోకులు, యిటాలియన్స్‌మీద యిటాలియన్ జోకులు .... ఇలా ఎన్నో జోకుల పుస్తకాలు అమెరికాలో అచ్చయి ఆయా దేశాలకి వెళ్తున్నాయి. అమెరికన్స్‌కి మన సంగతి తెలుసనుకుంటా. అందుకేమన్ని వదిలేసారు.

'ఫైవ్ హండ్రెడ్ గ్రేట్ ఇటాలియన్ జోక్స్' అనే పుస్తకంలో జె అల్లెన్ అనే రచయిత యిటాలియన్స్‌మీద రాసిన కొన్ని జోక్స్‌ని చదవండి. ఇటాలియన్ బదులు ఇవి 'ఇండియన్' జోక్స్ అయివుంటే పార్లమెంట్‌లో గొడవ చేసేవారు. అమెరికన్ అంబాసిడర్‌ని పిలిచి 'ఏమిటిది?' అని గద్దించేవారు. 'యు ఎన్. ఓ' దాకా ఈ అంశం పాకేది. పరాయిమనిషి పొడ గిట్టకపోవడమే కాకుండా మనలో పుడుకుమోత్తనం కూడా ఎక్కువే. బట్ ఇటాలియన్స్ వీటిని చదివి నవ్వుకున్నారు. ఎందుకంటే వాళ్ళలో సెన్సాఫ్‌హ్యూమర్ ఎక్కువ. ఫ

మాఫియా గేంగ్‌లీడర్ 'జే అల్లెన్'ని కాల్చేయలేదు. ఇలాంటివి భరించే మానసిక స్థైర్యం, చిరునవ్వు మనకి ఆ దేముడు ప్రసాదించుగాక.

1. ఇటాలియన్ వ్యాపారవేత్త ఎందుకు తన వ్యాపారంలో నష్టపోయాడు?
— అమెరికానించి పదిలక్షల 'చంకలోని వాసనని నాశనం చేసే సెంట్‌బాటిల్స్'ని తమ ప్రజలకి అవసరం వుందని గుర్తించి యిటలీకి యింపోర్ట్ చేసుకున్నాడు. కాని ఒక్కటీ అమ్ముడుపోక.
2. ఇటాలియన్స్ 'డజను'ని ఎలా లెక్కవేస్తారు?
— 1, 2, 3, 4, 5, యింకోటి, యింకోటి, యింకోటి....
3. వాషింగ్‌టన్‌లోని మేన్ హోల్‌కవర్‌ని ఏమని పిలుస్తారు?
— ఇటాలియన్ ఎంబసీకి ముఖద్వారం.
4. ఇటాలియన్‌కి, పోల్‌కి గల తేడా ఏమిటి?
— పోలిష్ మనిషి కిచెన్‌సింక్‌లో మూత్రంపోసే ముందు అంట్లగిన్నెలని తీస్తాడు. ఇటాలియన్ తియ్యడు.
5. ఇటాలియన్ సైనికుడికి శిక్షణ ఇచ్చే మొట్టమొదటి ఆయుధం ఏది?
— తెల్లజెండా
6. ఈ ప్రపంచంలో అతి పలచనయిన పుస్తకం పేరేమిటి?
— ఇటాలియన్ వార్‌హీరోస్
7. ఇటాలియన్ వైఫ్‌కి డెఫినిషన్ ఏమిటి?
— ఇంటిపని చేయడానికి సరిపడే యింధనాన్ని మంచంమీద మగాడు నింపే పరికరం.
8. ఏంజెలో తన ఇంటికి ఓ కోతిని తెచ్చాడు. అతని భార్య అందుకు అభ్యంతరం చెప్పింది. ఇలా.
— దీనికి నేనేం వండిపెట్టలేను.
— వండద్దు. అరటిపళ్ళు తింటుంది.
— దీనికి చాకిరీ చేయలేను.
— చేయద్దు. లెట్రిన్‌కి వెళ్ళే శిక్షణ యిచ్చాను.

– ఎక్కడ పడుకుంటుంది?
– మనతోనే.
– మరి వాసన సంగతేమిటి?
– మరేం ఫర్వాలేదు. నాకు అలవాటయినట్లుగానే ఈ కోతీ అలవాటు చేసుకుంటుంది.

9. బట్టలషాపుకి అమెరికన్, ఫ్రెంచ్, ఇటాలియన్ భార్యలు పేంటీలు కొనుక్కోవడానికి వెళ్ళారు.
అమెరికన్ : ఏడివ్వండి. సోమవారంనించి ఆదివారం దాకా.
ఫ్రెంచ్ : అయిదివ్వండి. సోమవారం నుంచి శుక్రవారం దాకా శని, ఆది నా లవర్‌తో గడుపుతా కాబట్టి ఆ రోజుల్లో పేంటీలు అవసరం లేదు.
ఇటాలియన్ : పన్నెండివ్వండి. జనవరి నించి డిసెంబర్ దాకా.

10. ఇటాలియన్స్ సగం చేతుల చొక్కాని ఎందుకు తొడుక్కోరు?
– ముక్కు చీమిడిని నగ్నంగా వున్న చేత్తో తుడుచుకోవడం బావుండదని.

11. ఆరంగుళాల పొడవుండి, తను మగాడు అని రుజువు కోవాలంటే యిటాలియన్ మేన్ ఏం చూపిస్తాడు?
– తన పేరున్న బర్త్ సర్టిఫికెట్.

12. ఇటాలియన్ బేస్తవారు ఇటాలియన్ అమ్మాయిలనే ఎందుకు పెళ్ళి చేసుకుంటూంటారు?
– చేపలు పట్టడానికి గేలానికి పురుగుల కోసం వెదుక్కోనక్కర్లేదు కాబట్టి.

13. అమెరికన్ స్కూల్స్‌లో చదువుకునే విద్యార్థికి, ఇటాలియన్ అమ్మాయికి గల పోలిక ఏమిటి?
– వాళ్ళిద్దరు ఫోర్త్ పీరియడ్ తర్వాత తప్పనిసరిగా స్నానం చేస్తారు.

14. డెలివరి టైంలో యిటాలియన్ అమ్మాయిలు తమకి కూతుర్లు పుట్టేప్పుడు ఎందుకు నవ్వుతూంటారు?

— పుట్టేఖాతురు మీసాలకి గిలిగింతలుపుట్టి.

15. స్కూల్లో తన క్రేయాన్‌మీది లేబిల్ వూడిపోతే ఇటాలియన్ టీచర్ ఎందుకు మథనపడ్డాడు?

— అదే రంగుదో తెలుసుకోవడం ఎలా అని.

16. 'పావలా పుచ్చుకుని సుఖాన్నందించే రోడ్‌సైడ్ వేశ్యవి నువు' అని మాఫియా లీడర్ రోక్కో తిడితే అతని భార్య కోపంతో అతన్నెలా చంపింది?

— పావలా బిళ్ళలున్న సంచీతో రోక్కో తల పగలగొట్టి.

17. ఓ అమెరికన్ తన ఫేమిలీ డాక్టర్ దగ్గరికి వెళ్ళి ఇలా చెప్పాడు.

"డాక్టర్, నేను ఓ పోలిష్ అమ్మాయితో ప్రేమలో పడ్డాను. నాది పోలిష్ బుర్ర అయితే కాని చేసుకోనంది."

"దాందేముంది. సగంబుర్రని తీసేస్తే నీది పోలిష్ బుర్రవుతుంది" చెప్పాడు డాక్టర్.

ఆపరేషన్ అయ్యాక డాక్టర్ బాధగా చెప్పాడు.

"సారి ఫ్రండ్, పొరబాట్న సగం బదులు ముప్పాతిక బుర్ర తీసేసాను."

"మామామియా. అయితే నేను యిటాలియన్‌ని అయ్యానన్న మాట" అన్నాడా అమెరికన్.

ఇంకా కొన్ని జోక్స్ అయితే మన ప్రెస్ అచ్చులో అంగీకరించని రీతిలో వున్నాయి. యిలాగే అమెరికాలో నీగ్రోలమీద, పోలండ్, ఐర్లాండ్ వారిమీద, యింకా లాయర్స్, డాక్టర్స్, నటీనటులు, ప్రీస్టులు నన్స్, గేస్... ఒకటేమిటి. ఎన్నో తరగతులవారిమీద జోక్‌బుక్స్ బ్రిటన్‌లో, అమెరికాలో విస్తృతంగా అచ్చవుతున్నాయి. ఇలాంటివి చదివి నవ్వుకునే హుందాతనం ఆయాజాతులు, తరగతులు డిగ్నిటీని తెలియచేస్తుంది. ఈ యిటాలియన్ జోక్స్ (యితరాలు కూడా) సృష్టించడం అమెరికన్స్ తప్పయినా, కాకపోయినా వాటిని పట్టించుకోకుండా హుందాగా వుండగలగడం యిటాలియన్స్ గొప్పతనాన్ని చాటి చెప్తుంది.